
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 27-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# స్థానిక ఎన్నికలకు.. సమయం వేలాయే..

## పూర్తయిన రిజర్వేషన్ ప్రక్రియ
## సెప్టెంబర్ ఆఖరి వారంలో నోటిఫికేషన్?

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకెళుతోంది. ఓవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక జీవో జారీ చేసేందుకు కసరత్తు కొనసాగిస్తూనే.. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అవసరమైన వివరాల సేకరణ, సన్నాహాలు ముమ్మరం చేసింది. జిల్లాలో 241 సర్పంచ్, 2012 వార్డులతో పాటు 12 ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ప్రత్యేక జీవోను శుక్రవారం విడుదల చేసింది. ఈనెల ఆఖరి వారంలో స్థానిక ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్‌లు వెలువడనున్నట్టు సమాచారం. గ్రామ, మండల, జడ్పీటీసీల వారీగా పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వివరాలను కూడా సిద్ధం చేస్తోంది. ఆయా కేంద్రాలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సామగ్రి, యంత్రాంగానికి సంబంధించిన వివరాల సేకరణ కూడా ఇప్పటికే పూర్తయింది. ఎన్నికలకు షెడ్యూల్ విడుదలై, నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక, ఖరారైన అభ్యర్థులను బట్టి వారికి కేటాయించిన గుర్తుల ప్రకారం బ్యాలెట్ పత్రాలను ముద్రించనున్నారు. వీటిని కూడా మండల, జిల్లాల వారీగా అందుబాటులో ఉన్నచోట ముద్రించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సమరానికి ఎట్టకేలకు రంగం సిద్ధమైంది.

# వదలని వాన.. జనం హైరానా


- ఎడతెరిపి లేని వానతో జనజీవనం అస్తవ్యస్తం
- జలమయమైన రోడ్లు, గంటకొద్దీ ట్రాఫిక్ జామ్
- నీటమునిగిన కాలనీలు.. ఇండ్లలోకి వరద నీరు
- పొంగుతున్న నాలాలు, చెరువులను తలపిస్తున్న లోతట్టు
- మూసీ ఉగ్రరూపం.. మూసారంబాగ్ బ్రిడ్జి మూసివేత



2లో

## మహాలక్ష్మి దేవి అంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో శరణ నవరాత్రి సందర్భంగా 5వ రోజు మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అనంతరం అన్నప్రసాదల సేవ కూడా చేపట్టడగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.





## ధీరత్వానికి.. తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ

**సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, జంగయ్య,నర్సింహా, బాలకృష్ణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి



**రాజపేట, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రాజాపేట రజక సంఘం అధ్యక్షులు ఐరేని అంజయ్య అధ్యక్షతన గాంధీ కూడలిలో ఐలమ్మ జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల రజక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, సంగం మధు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, జూపల్లి ప్రవీణ్,వరిమడ్ల కనకయ్య, ఎస్ నాని, ఐరన్, పరశు రాం,సంగం ఆంజనేయులు,కుమార్, కోయ లక్ష్మీ నరసింహ, బూరుగు శేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడితే వీరేశం, చింతల దాసు, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకాల ఉపేందర్,బొంగోని ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారుద

## నాయనమ్మ కు తలకొరివి పెట్టిన మనుమరాలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన గిద్దె వెంకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వెంకమ్మ కొడుకు ఉప్పలయ్య 12 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో చనిపోగా ఉప్పలయ్య చిన్న కుమార్తె గిద్దె దీపిక నాయనమ్మకు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. నాయనమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన గిద్దె దీపికను చూసి పలువురు కంటతడి పెట్టుకున్నారు



# జూపార్కు సమీపంలోని ఓల్డ్ సిటీ ఐటిఐలో...

**నేడు 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్' ప్రారంభం**

**-ఐటీఐ,ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక వెల్లడి.**




**జూపార్కు, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** పాతబస్తీ జూపార్కు సమీపంలోని తాడ్ బన్ లోగల ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా రూ. 40 కోట్ల వ్యవయంతో టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో అభివృద్ధి చేసిన 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్'ను ఈనెల 27వ తేదీన ప్రభుత్వ ప్రారంభించనున్నట్లు ఐటీఐ మరియు ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సుల పరంపరలో భాగంగా ఈ సెంటర్ ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, బహదూర్ పుర శాసనసభ్యుడు మహమ్మద్ ముబీన్, శాసన మండలి సభ్యులు మీర్జా రియాజ్ హుల్ హసన్, సురభి వాణిదేవి, మిర్జా రహమత్ బేగ్, ఏ.వి.ఎన్. రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ ఖదీర్ తోపాటు ప్రిన్సిపల్ సెక్రటరీ, కార్మిక ఉపాధి మరియు శిక్షణ విభాగం కమిషనర్ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్, బీడీఎల్ చైర్మన్ అండ్ ఐఎంసి అడిషనల్ జనరల్ మేనేజర్ జి.చీన, జాయింట్ డైరెక్టర్ ఎస్.వి.కే నగేష్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ .రాజా, డిప్యూటీ డైరెక్టర్ ట్రైనింగ్ పి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు ఆమె వివరించారు. ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా కొత్త భవిష్యత్ కోర్సులు విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఇండస్ట్రీ 4.0 అడ్వాన్స్డ్ మెషిన్ పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అందు కోసం టాటా టెక్నాలజీ లిమిటెడ్ తన సిఎస్ఆర్ పథకం , ఐటీఐ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో ఆధునాతన భవనం విద్యార్థులకు శనివారం నుంచి అందుబాటులో రావడం పట్ల ప్రిన్సిపాల్ ఎస్.రేణుక సంతోషం వ్యక్తం చేశారు.

# వదలని వాన.. జనం హైరానా

ఎడతెరిపిలేని వానతో నగరంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రధాన రహదారులు చెరువుల్లా మారిపోతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద చేరి కాలనీలు, బస్తీల ప్రజలు అవస్థలు పడుతున్నారు. నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ప్రధాన రహదారులపై వరద నీరు ఏరులై పారుతుండటంతో గంటల తరబడిగా ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ఆఫీస్‌లకు వెళ్లేందుకు, విధులు ముగించుకొని ఇండ్లకు వెళ్లేందుకు వేతన జీవులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీల ఇండ్లలోకి వరద నీరు చేరి వస్తువులు, నిత్యావసరాలు ధ్వంసమవుతున్నాయి. నాలాలు, మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లడంతో మురుగు నీరు రోడ్లు, ఇండ్లలోకి చేరుతున్నది. వరుసగా వర్షాలు కురుస్తున్నా జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీసు విభాగాల అధికారులు సహాయక చర్యలను నామమాత్రంగా చేస్తున్నారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో ఆ విభాగం పోలీసులు విఫలమవుతున్నారని మండిపడుతున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి వర్షంలో ఎదురుచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెరిపివ్వకుండా కురుస్తున్న వర్షానికి నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు చేరుతున్నది. కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, బార్కస్, ఉప్పుగూడ, మల్లాపూర్, లాలాపేట, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, వివేకానందనగర్, బాచుపల్లి, హైదర్‌నగర్, ఓయూ, యాకుత్‌పురా, ఆల్విన్‌కాలనీ, ప్రగతినగర్, నిజాంపేట, జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి, నాచారం, హబ్సిగూడ, తార్నాక, ఛత్రినాక తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్ మంజీరా పైప్‌లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ వెళ్లే మార్గంలోని రైల్వే అండర్‌పాస్‌లోకి వరద నీరు చేరింది. యూసుఫ్‌గూడ పరిధిలోని కృష్ణానగర్‌ను వరద వీడటంలేదు. పాతబస్తీలోని పలు కాలనీలు జలమయం అవుతున్నాయి.

**అడ్రస్‌లేని హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది**

నగర వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నా..హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది ఎక్కడా కనిపించలేదు. మేయర్ కనీసం బయటకు రాలేదంటూ నీట మునిగిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే కనిపిస్తున్నారని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులపై మండిపడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా ముందు చర్యలు చేపట్టి నివారించాల్సిన వారు ఎక్కడా కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా వర్షం కురుస్తూనే ఉండటంతో కాలనీలన్నీ వరదలోనే ఉన్నాయి. ఏక్షణంలో ఏం జరుగుతుందో తెలియక బస్తీల వాసులు బిక్కుబిక్కుమంటూ వెళ్లదీస్తున్నారు.

**డెలివరీ బాయ్స్ జరభద్రం..!**

నగరంలో భారీ వర్షం కురుస్తుండటంతో స్విగ్గీ, జొమాటో తదితర ఫుడ్ ఆధారిత యాప్ సేవలు అందించే డెలివరీ బాయ్స్ తమ రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్ అవగాహన కల్పించింది. రెయిన్ బోనస్ డబ్బుల కోసం రిస్క్ ఏరియాల్లో డెలివరీ సేవలు అందించడం తగ్గించాలని యూనియన్ ప్రతినిధులు సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. గిగ్ వర్కర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని మాటిచ్చి ఇప్పటి వరకు చేయలేదని గుర్తు చేశారు. ప్రమాద బీమాతో కూడిన సామాజిక భద్రత కల్పించాలని, సరైన వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారికి రూ. 5 లక్షల పరిహారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

క్రైమ్ మిర్రర్
శనివారం 27-9-2025

# అందరికి తెలిసాక ఆకస్మికం ఎలా అవుతుంది..!?

- ఇదేమి చిత్రం..ముందే సమాచారం ఇచ్చి.. అలెర్ట్ చేసి తరువాత పరిశోదనా..!?
- ఆసుపత్రి చుట్టూ పిచ్చి మొక్కలు.. వృధాగా వెళ్తున్న నీరు..!?
- పరిశుభ్రత పాటించి వైద్యం అందించండి..!?
- డిఎంహెచ్వో రాకతో కళకళలాడుతున్న పిహెచ్.సి, సిహెచ్.సి..
- ప్రతి రోజు ఇలానే ఉంటే బాగుండు.. రోగుల ఆవేదన..!?

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** నేను గిచ్చినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్ అనే సామెతకు, ఏమాత్రం తేడా లేదు డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ..!? మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటి పరీక్ష క్యాంప్ పరిశీలనకు, నల్లగొండ డిఎంహెచ్వో వచ్చారు.!? పదవ తరగతి ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు, ఎన్నడూ కనపడని సిబ్బంది సైతం, ఆసుపత్రిలో కళకళలాడుతున్నారు..!? ఆసుపత్రి నిండా రోగులే కాకుండా, సిబ్బందితో దసరా పండుగను తలపిస్తుంది..!? ఆసుపత్రి చుట్టుపక్కల వాతావరణం మొత్తం, చెత్తాచెదారం మురికి నీటితో దోమలు, ఈగల బెడదతో కంపు కొడుతుంది..!? ప్రజలకు ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో చెప్పే డాక్టర్లు, పరిసరాల పరిశుభ్రతతపై చిన్న చూపు చూస్తున్నారు..!? ఆసుపత్రి చుట్టూ పెద్ద పెద్ద చెట్లు, మొక్కలు, చెత్తా చెదారంతో ముక్కులు పగిలిపోతున్నాయి..!? ఆసుపత్రి మాత్రమే కాకుండా పరిసరాలు శుభ్రంగా ఉండాలని, అధికారులు ఎందుకు ఆలోచన చెయ్యడం లేదని ప్రశ్నిస్తున్నారు స్థానికులు..!? ఉన్నత అధికారులు వచ్చినప్పుడు పరుగులు తీసే, వైద్యులు సాదారణ సమయంలో కూడా రోగులను పట్టించుకుంటే బాగుండని అనుకుంటున్నారు మండల ప్రజలు..





# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి



**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంగం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏ ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.




# వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి

**ఆమనగల్ క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయం నందు చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర 130 జయంతి పురస్కరించుకొని భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక దొరల పట్ల అపర కాళికాదేవి మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ఈసందర్భంగా వారికివే మాఘన నివాళులు కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము ఆమనగల్ రజక యువజన సంఘం నాయకులు అధ్యక్షులు పాతకోట నరసింహ నాగిళ్ళజగన్ నాగిల్ల లింగం మద్దూరి అయోధ్య ముగ్గు వెంకటేష్ మద్దూరి రమేష్ నాగిళ్ళఅశోక్ నాగిళ్ళఅమర్ పాతకోట సిరి తదిదురులు పాల్గొన్నారు





## మహా'లక్ష్మి..'దేవి అలంకరణలో..దుర్గమ్మ..!!

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజును శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణ అంటారు. ఇది సాధారణంగా నవరాత్రులలో ఐదవ రోజున జరుగుతుంది. ఈ రోజున, అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో ధనం, ధాన్యం, ధైర్యం, విజయం, విద్య, సౌభాగ్యం, సంతానం, మరియు గజలక్ష్మీ వంటి అంశాలకు ప్రతిరూపంగా పూజించబడుతుంది. ఈ అలంకారాన్ని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. మంగళప్రదమైన మహా లక్ష్మీ.. మూడు శక్తుల్లో ఒకటి. డోలాసురుడు అనే రాక్షసుడిని వధించిందన అమ్మవారు శక్తిత్రయంలో మధ్య శక్తి. మహాలక్ష్మీని ఉపాసిస్తే ఆశించిన ఫలితాలు త్వరగా అందుతాయని భక్తుల విశ్వాసం. అమ్మవారి పూజ ఏదైనా కానీ శ్రీ సూక్తం విధానంలో చేస్తారు. లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవత్ బ్రహ్మేంద్రర గంగాధరాం త్వాం త్రైలోక్య కుటుంబినీం సరిసిజాం వందే ముకుంద ప్రియాం..

## చెరువులు తెగిపోయాయన్న అసత్య ప్రచారాలు వదంతులు నమ్మకూడదు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** ప్రస్తుతం జిల్లా పరిధిలోని చెరువులు అన్ని పటిష్టమైన స్థితిలో భద్రంగా ఉన్నాయని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని స్పష్టం చేశారు. సంబంధిత ప్రాంతాల్లో ఇరిగేషన్ డీఈఈలు, ఏఈఈలు, లష్కర్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారుల నుంచి అందే సమాచారం తప్ప వేరే వదంతులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సామాజిక మాధ్యమాలు లేదా ఇతర మార్గాల్లో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ములుగు గన్పూర్ భీం గన్పూర్ చెరువు తెగినట్లు కొందరు సామాజిక మాధ్యమాల్లో గురువారం ఉదయం నుండి అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి వదంతులు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని స్పష్టం చేశారు.



# కల్వకుర్తిలో కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**ధనలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. 5 రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన, వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు, సుధాకర్ రావు ధ్యానం వల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేందర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ అయినను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నైవేద్యం సమర్పించడం పెద్ద మంగళహారతి ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదే విధంగా సాయంత్రం 6 గంటలకు సత్య సాయి సేవా బృందంచే రుద్రాభిషేకం కార్యక్రమం ఉంటుందని, కోలాటాలు, దాండియా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పి గిరిబాబు, సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల పట్టణ అధ్యక్షులు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప ఆశీస్సులు పొందారు.

# ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రముఖ ఎం.ఎన్.సి కంపెనీలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాసబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎం ఎన్ సి కంపెనీలో విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసే విధానం ప్రధానంగా వెనకబడిన తరగతుల కుటుంబాల యువతకు ప్రాధాన్యతనిస్తు కొనసాగుతుందని, ఈ ప్రక్రియలో విద్యార్థులకు ముందుగా ఒక నెలపాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్ తర్వాత, ప్రాక్టికల్ పనితీరు, ఇంటర్వ్యూ ఫలితాల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా కష్టపడి నేర్చుకుంటే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని నిరూపిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థుల వార్షిక ఆదాయం సుమారు రూ.6 లక్షలు ఉంటుందని, ఈ కంపెనీలో గతేడాది 62 మందికి పైగా విద్యార్థులకు టాస్క్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారితో పాటు ఈ సంవత్సరం మరో 5 మంది విద్యార్థులు కూడా ఎంపికై ఈరోజు నియామక పత్రాలు అందుకున్నారని చెప్పారు. ఆర్థిక వెనకబడిన విద్యార్థులకు మంచి వార్షిక ఆదాయంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తు వారికి వారి కుటుంబాలకు ఆనందంతో పాటు ఆర్థిక భరోసానిస్తున్న ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు టాస్క్ బృందానికి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టాస్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి అలంకారణ కుంకుమ అర్చన



**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** పట్టణంలోని శ్రీశివ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ, ఆధ్వర్యంలో అప్పం ఉదయశ్రీ రాఘవ దంపతులు పూజాకార్యక్రమలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమ అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి బాలకిష్టయ్య కార్యదర్శి అవ్వారి శివలింగం కోశాధికారి సత్యరాములు యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి ప్రధాన కార్యదర్శి చెరుకు రవి కార్యదర్శి గుద్దేటి మహేష్ నేత, మహిళ సంఘం అధ్యక్షురాలు. అప్పం అలివేలు పద్మశాలి సంఘం నాయకులు అప్పంశ్రీను మసున గిరి ప్రసాద్ మసున మురలీధర్ ఎంగలి శ్రీధర్ పున్న శ్రీను చిలివేరి వాసు ఏలే శివకుమార్, దోర్నాల ఈశ్వరయ్య ఏలే నిరంజన్ తిరుపతయ్య, మామిడిశెట్టి శంకరయ్య భద్రయ్య మసున శ్రీనుగుజ్జరి ప్రవీణ్ చంద్రమౌళి బావాండ్ల భాస్కర్, బావాండ్ల శంకర్ చంద్రయ్య గుజ్జరి జగదీష్ దోర్నాల భాస్కర్ గాజుల కృష్ణయ్య గుద్దేటి శివ, మహిళలు భక్తులు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మునుగోడులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ జయంతి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు బాతరాజు సత్తయ్య ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు రేవెల్లి సాయిలు, రేవెల్లి సైదులు, పగిళ్ల ఎల్లయ్య, కొరటికల్లు యాదయ్య, వట్టికోటి నర్సింహ్మా , భీమనపల్లి స్వామి, పగిళ్ల యాదయ్య, వట్టికోటి లింగయ్య, కట్టేకుంట్ల నవీన్ , రేవెల్లి గణేష్ , మరియు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులే వాడుదాం

**మేక్ ఇన్ ఇండియా నినాదం దేశమంతా వ్యాపించాలి**

**దేశంలోని ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులే వాడాలని బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు.**



**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** ఇతర దేశాలపై ఎక్కువ ఆధారపడితే బంగ్లాదేశ్ నేపాల్ ఫిలిప్పిన్స్, పాకిస్తాన్లో నెలకొన్న రాజకీయ ఆర్థిక అస్థిర పరిస్థితులే ఎదురవు తాయని హెచ్చరించారు. అందుకే దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ ధ్యేయంతో ముందుకుసాగుతున్నారని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా ప్రణాళికను ప్రోత్సహిస్తూ, స్వదేశీ వస్తువులే వాడాలని స్వదేశీ వస్తువులను విక్రయించాలని ప్రజలకు మోదీ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. సమాజంలో వివిధ వృత్తులపై ఆధారపడి జీవించే వారిని ఆదుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు చేనేత వస్త్రాలు ధరించడంతో పాటు వాటిని కొనుగోలు చేయాలని ప్రచారం చేయాలన్నారు. ప్రపంచంలోనే ఇండియా నాల్గో ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కేంద్రం ముందుకెళు తుందని తల్లోజు ఆచారి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలిపారు




## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి : ఎస్సై ఇరుగు రవి కుమార్

- దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎస్సైకి ఆహ్వానం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీశ్రీ శివరామ ఆలయములో జరుగుతున్న దసరా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శుక్రవారం మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ను ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం కలిసి సాధారణంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసి శాలువాతో సన్మానించి శివశక్తి పీఠం జ్ఞాపికను అందజేశారు.ఎస్సై ఇరుగు రవి కుమార్ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు..ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, అర్చకులు శ్రీరామోజు మహేష్ బొల్లోజు శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ఓపెన్ చేసిన ఎంఎల్ఏ



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని చల్మెడ గ్రామములో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..నిర్వాహకులు పెరిక భాస్కర్ శాలువాతో సన్మానించారు..దుర్గా ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం

- కరెన్సీ నోట్లతో అలంకరణ
- విశేషంగా సామూహిక కుంకుమార్చనలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాలక్ష్మీదేవిగా, గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు విశేషంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**భువనగిరి, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** ఈనెల 27న సిపిఎం ఆధ్వర్యంలో రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ ఆర్) అలైన్ మెంట్ మార్చాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలనే కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో భూములు కోల్పోతున్న రైతులు వారికి మద్దతుగా వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల పేరుతో వివిధ మండలాల్లోని రైతులకు సంబంధించిన వేలాది ఎకరాల భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు ప్రభుత్వం చెప్పిన విధంగా హైదరాబాద్ ఔటర్ రోడ్డు నుండి 40 కిలోమీటర్లు అవుతల భాగంలో రీజనల్ రింగ్ రోడ్డు ఉండాలన్న ప్రతిపాదనను ఎమ్మెల్యేల, మంత్రుల, రియల్ ఎస్టేట్ సంస్థల, బడా వ్యాపారుల భూములను కాపాడడానికి, వారి ప్రయోజనాల కోసం మార్చారని విమర్శించారు. ఉత్తర భాగంలో గత అలైన్ మెంట్ ప్రకారం తుర్కపల్లి, రాజపేట యాదగిరిగుట్ట, మోటకొండూర్ మండలాల మీదుగా భువనగిరి మండలంలోని చివరి గ్రామాల నుండి పోవలసిన రోడ్డు మధ్యన నుండి ఎందుకు పోతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ప్రాంత రైతులు యాదగిరిగుట్ట టెంపుల్, హైదరాబాద్ - వరంగల్ ప్రధాన రహదారి మరియు కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల కోసం, హై టెన్షన్ విద్యుత్తు లైన్లో కోసం భూములు కోల్పోగా ఉన్న కాస్త భూమిని కూడా రీజనల్ రింగ్ రోడ్ పేరుతో గుంజుకుంటే రైతులు ఏ విధంగా బతుకుతారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రతిపాదనలను విరమించుకోవాలని, ముందు ప్రకటించిన అలైన్ మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులు భూములు ఇవ్వాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలో పెద్ద ఎత్తున రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పాల్గొని ధర్నా నువ్వు జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# బ్రాహ్మణపల్లి రోడ్డు సమస్యకు తాత్కాలిక పరిష్కారం

- కల్వర్టు నుంచి కిందకు కాల్వను తవ్విన హైడ్రా అధికారులు
- పనులను అడ్డుకున్న బాధితులు
- ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ ధర్నా





**తుర్కయంజాల్, సెప్టెంబర్ 26:** తొర్రూరు-బ్రాహ్మణపల్లి మధ్య రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఎర్రకుంట చెరువు సమస్యకు హైడ్రా అధికారులు తాత్కాలిక పరిష్కారం చూపారు. శుక్రవారం భారీ బందోబస్తు మధ్య కల్వర్టు నుంచి కిందనున్న వెంచర్ వరకు నీరు వెళ్లేందుకు కాల్వను తవ్వారు. హైడ్రా సీఐ తిరుమలేష్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారుల సమక్షంలో పనులు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా అధికారులను పలువురు రైతులు, మహిళలు హైడ్రా అధికారులను అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. తమకు ఉన్న కాస్త భూమిని కూడా పనికిరాకుండా చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ సందర్భంగా హైడ్రా సీఐ తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం, విపత్తు నిర్వహణ కింద తాత్కాలికంగా పరిష్కారం చూపినట్లు తెలిపారు. 60 ఫీట్ల రోడ్డు వెంట కాల్వను తవ్వినట్లు పేర్కొన్నారు. చెరువు, కల్వర్టు విషయం హైడ్రా దృష్టిలో ఉందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు వెల్లడించారు.

### కాంగ్రెస్ నేతల చొరవతో పరిష్కారం

తొర్రూరు ఎర్రకుంట చెరువు కల్వర్టుతో కొన్నిరోజులుగా ఇరుగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీవర్షాల వల్ల చెరువు నిండుకుండలా మారి అలుగు పారుతోంది. దీంతో వాహనాలు, ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బ్రాహ్మణపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు కొంతం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులను అలర్ట్ చేశారు. హుటాహుటిన సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎలిమినేటి తిరుమలరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలిమినేటి ధన్ పాల్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### చెరువు వద్ద బీఆర్ఎస్ నేతల ధర్నా

తొర్రూరు ఎర్రకుంట చెరువు వద్ద కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన రోడ్డును తిరిగి యథావిధిగా నిర్మించాలని బ్రాహ్మణపల్లికి చెందిన బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. హైడ్రా అధికారులను అడ్డుకున్నారు. కల్వర్టు వద్ద వర్షంలో రోడ్డుపై కూర్చొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన ప్రాంతంలో ఎలాంటి అలుగు లేదని, కొందరి స్వలాభం కోసం రోడ్డును ఇష్టారీతిన తవ్వారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపతీశ్వర్ రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాలా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలంటూ చీఫ్ ఇంజనీర్ కలిసిన బిఆర్ఎస్ నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎన్డిపి నాలాల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్న విషయంపై, ప్రజల సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రజాప్రతినిధులు ఎస్ఎన్డిపి చీఫ్ ఇంజనీర్ జ్యోతిర్మయిని డి.ఈ అనురాధ తో కలిసి బడంగ్పేట్ మీర్పేట్ పరిధిలోని నాలా నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి సకాలంలో పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులను తొలగించాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాలాల పనులు పూర్తి చేయడంలో ఎదురవుతున్న సమస్యలను విపులంగా వివరించి, త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, దిండు భూపేష్ గౌడ్, బోయపల్లి శేఖర్ రెడ్డి, శీను నాయక్, మదారి రమేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**భాగ్య నగర్ విభాగ్ లోని విద్యాభారతి విజ్ఞాన కేంద్రము నాదర్ గుల్ అనుబంధముగా సేవా బస్తీ గాంధీ నగర్ శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రములో బడంగ పేట్ కార్పొరేషన్ 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్, విద్యాభారతి విజ్ఞాన కేంద్రము నాదర్ గుల్ ప్రబంధకారిని సభ్యురాలు మాతృమూర్తి శ్రీమతి నిమ్మల సునీత, పాఠశాల సేవా సంయోజక్ మాతృమూర్తి శ్రీమతి రచన సంస్కార కేంద్ర చిన్నారులకు పుస్తకములు అందజేసారు. ఈ కార్యక్రమములో విభాగ్ సేవా సంయోజక్ గౌరవనీయులు రాఘవ రెడ్డి బస్తీలోని మాతృమూర్తులు పాల్గొన్నారు.(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

## తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ

**కొండుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**



**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు:-** తెలంగాణ ధీరవనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా శుక్రవారం కొందుర్గ్ మండల కేంద్రం బస్టాండ్ లో జరిగిన జయంతి వేడుకలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అనంతరం వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అన్ని కొనియాడారు.ఆమె ఏ ఆశయాలకై పోరాడారో ముందు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రామస్వామి, శంకర్, గోపాల్,రాజు,సుబ్బయ్య గౌడ్,రఘు, నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలి...

**కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తల్లిదండ్రులు,అధ్యాపకుల సమావేశం కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి సూచనలు సలహాలు ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలని అలాగే ప్రతిరోజు వారి కళాశాలలో జరిగే బోధనా కార్యక్రమాల గురించి పిల్లలను అడిగి తెలుసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కనీసం నెలకు ఒకసారైనా కళాశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల స్నేహితులు వారి ప్రవర్తన గమనిస్తూ వారికి సరియైన మార్గదర్శనం చేస్తూ ఉండాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో , 



అధ్యాపకులతో విద్యార్థుల తల్లిదండ్రులు ముఖాముఖి విద్యార్థుల ప్రగతిని గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకులు మంగ్యా నాయక్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు జనార్ధన్, ముత్యాలు, మాధవి, రమేష్ ,కౌసర్ ,భాస్కర్ రావు, లక్ష్మీ నరసింహ, నరసింహారావు, లింగయ్య, శేఖర్, ఉష, శ్రవణ్, మహేశ్వరి, అమీర్ ఖాన్, జావేద్, మంజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

# ఐలమ్మ వారసత్వాన్ని కోనసాగిస్తాం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిన ఐలమ్మ వారసత్వాన్ని కోనసాగిస్తామని సిపిఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహ్మ అన్నారు. వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ అధ్వర్యంలో మీర్ పెట్ చెరువు కట్టపై ఉన్న అ మహనీయురాలి విగ్రహానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, బాలపూర్ మండల ఇన్ చార్జి గోరెంకల నర్సింహ్మ,బాలపూర్ మండల కమిటీ సభ్యులు దాసరి బాబు, సీనియర్ నాయకులు సుంకోజు యాదగిరి చారి, బిసిడబ్ల్యు మండల నాయకులు నీలం వెంకయ్య, మల్లికార్జున్ లతో కలిసి పూల మాలలు వేసి ఐలమ్మకు విప్లవ జేజేలు తెలిపారు. అనంతరం గోరెంకల నర్సింహ్మ మాట్లాడుతూ 1940వ సంవత్సరం కాలంలో పెత్తందారీ వర్గాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారని దొరా అని పిలువకపోతే ఆధిపత్య వర్గాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేదని వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి, తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ



భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారని, ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ తెలంగాణ వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ఐలమ్మ అని జయంతి సందర్భంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని భవిష్యత్తులో ఆమె వారసత్వాన్ని కోనసాగిస్తామని తెలిపారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**బాలానగర్ మహిళ పోలీస్ లకు ప్రథమ బహుమతి**

**బాలానగర్, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పోలీసులు ఈసారి మరింత వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకను గురువారం చింతల్‌లోని ఎంపీఆర్ ఫంక్షన్ హాల్‌లో సాంప్రదాయానికి ఆధునికతను జోడించి ఘనంగా జరుపుకున్నారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ సంబరాల్లో బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల మహిళా ఎస్.ఐ.లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల గుమ్మా' అంటూ బాలానగర్ మహిళా పోలీసులు ఆడిపాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ సరితా రెడ్డి సారథ్యంలో మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను నెత్తిన పెట్టుకొని రావడంతో ఫంక్షన్ హాల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మల పోటీలో రంగురంగుల పూలతో అద్భుతంగా అట్ల బతుకమ్మను పేర్చిన బాలానగర్ మహిళా పోలీసులు ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. ఏసీపీ నరేష్ రెడ్డి సిబ్బంది ఎస్ఐ సరితా రెడ్డి, మహిళా పీసీలు శ్వేత, అంజలి, మాధవి, శ్రీదేవి, చంద్రకళను అభినందించి, ఏసిపి చేతుల మీదుగా వారు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సిబ్బందికి, మహిళలకు అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ ఎంతో ప్రత్యేకం అన్నారు. నేటి సంబరాలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయని, బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ పరధి సీఐలు నర్సింహా రాజు, గడ్డం మల్లేష్, శ్రీనివాసులు, జగద్గిరిగుట్ట డి.ఐ. నరేందర్ రెడ్డి సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు నాటి పోరాటానికి స్ఫూర్తిదాయకం

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వీరనారి చాకలి ఐలమ్మ జన్మదినం సందర్భంగా ఫతేనగర్ దోబీ ఘాట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ కార్పొరేటర్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన వీరనారి అని, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె త్యాగాలు, పోరాటం నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫతేనగర్ బాలానగర్ రజక సంఘం సభ్యులు, తమ కోరిక మేరకు దోబీ ఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి గ్రానైట్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల అభ్యర్థనలు నెరవేర్చడం నా



కర్తవ్యమని భావిస్తున్నాను. ఫతేనగర్ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ అశోక్, బిక్షపతి ఏట్టయ్య, బాగయ్య, శివరామకృష్ణ, రాము, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# అమ్మ వారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**ఆమనగల్ క్రైమ్ మిర్రర్:** మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సాయంత్రం పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని,అమ్మ వారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అన్నారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతము అని అన్నారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు. నేనవాత్ పత్యనాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ యూత్ ప్రెసిడెంట్ వద్దే వెంకటేష్ నాయకులు సైదులు శ్రీకాంత్ యాదవ్ భాస్కర్ మహేష్ నేత దేవేందర్ ఉత్సవ కమిటీ సభ్యులు



మామిడిశెట్టి ప్రవీణ్ (శ్రీశైలం(సిరి), బిబులుమహేష్ టిల్లు తేజ కృతిక్ తదితరులు పాల్గొన్నారు

# చెడుపై మంచిని సాధించిన జయమే విజయదశమి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** దసరా ఉత్సవాలు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి నిర్వహించుకుంటామని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ విగ్రహాన్ని శుక్రవారం రమేష్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్ ,సతీష్ గౌడ్, సుధాకర్, తూము సంతోష్, పల్లపు వేణు, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపానికి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలి

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి వినతి పత్రం అందించిన కాలనీవాసులు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ చుట్టూ నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరి గోడ) నిర్మాణం వల్ల విగ్రహాల వెనుకవైపు రోడ్డులో ఉన్న వినాయక మండపానికి ఇబ్బంది లేకుండ నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ విషయాన్ని శేరిలింగంపల్లి శాసన సభ్యులు పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీ వాసుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.డి ముజీబ్, సౌందర్య, రాము, అభి, రమేష్, అంబేద్కర్, మహేష్, మహేష్, శరత్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి, మూసాపేటలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యువ నాయకుడు గాదే శివ చౌదరి, యాదగిరి, సత్యనారాయణ, నరసింహా యాదవ్, రాజు, తూము సంతోష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు



చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి. **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్).**


# తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :**తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి, మూసాపేటలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యువ నాయకుడు గాదే శివ చౌదరి, యాదగిరి, సత్యనారాయణ, నరసింహా యాదవ్, రాజు, తూము సంతోష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు




# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి వినతి పత్రం

- వినతి పత్రాన్ని అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.
- కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు కూకట్పల్లి నియోజకవర్గం పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా బాధితులకు అండగా ఉంటా

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల పై మీ ప్రతాపమా...

ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలపై హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకం ఎంతవరకు సమంజసమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తి ప్రాంతాలలో పర్యటించి ఇటీవల హైడ్రా కూల్చివేతల సందర్భంగా నిరాశ్రులైన నిరుపేదలను ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 307 సర్వే నెంబర్ లో ఎందరో పేదవారు చాలా సంవత్సరాల నుండి నివాసం ఏర్పరచుకొని ఉంటున్నారని వారి గూడును హైడ్రా కూల్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ మొదటి రోజున కూల్చివేతలు చేయడం బాధాకరమన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిసి పూర్తి వివరాలను అందజేయనున్నట్లు అని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తాను అండగా ఉండి పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, ఆయా బస్తీల ప్రజలు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి రిసార్ట్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

డాక్టర్ జి.బి. కే. రావు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రగతి రిసార్ట్లో శుక్రవారం బతుకమ్మ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఉద్యోగులు, కుటుంబ సమేతంగా విల్లా యజమానులు అందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ డాక్టర్ జి .బి. కే. రావు డైనమిక్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ చంద్ర ఫైనాన్స్ డైరెక్టర్ జి.వి.కుమారి డైరెక్టర్ పి.ఏ.ఎం, రామకృష్ణ పాల్గొన్నారు. డాక్టర్ జి బి కే రావు మాట్లాడుతూ. ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు బతుకమ్మ పండుగను మనమంతా కలిసి జరుపుకోవడం నిజంగా ఒక మధురమైన అనుభమని అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.కాగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ నాయకులకు ఎమ్మెల్యే జీఎస్ఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగా ఉంటూ పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, అవినీతి అక్రమాలను వెలికి తీయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా వార్తలు రాయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, కోశాధికారి మందల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు సుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు ఉన్నారు.

# సారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

శ్రీరంగాపూర్ గ్రామంలో నీట మునిగిన మెరుగు నిర్మలమ్మ ఇల్లు

ఆరు నెలలుగా పెరాలసిస్ తో బాధపడుతున్న భర్త సత్తయ్య

ఇల్లు కేటాయించి ఆదుకోవాలని వేడుకోలు..

సముద్రాన్ని తలపిస్తున్న ఇంటి పరిసరాలు







**(క్రైమ్ మిర్రర్) కొందుర్గు:** కొందుర్గు మండలం, శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మెరుగు నిర్మలమ్మ ఇల్లు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి నీట మునిగి సముద్రాన్ని తలపించింది. వర్షపు నీరు ఇంటిలోకి చేరి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ తడిసి ముద్దైన పరిస్థితి కుటుంబ సభ్యుల కన్నీటికి కారణమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిర్మలమ్మకు ఇల్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అయ్యింది పేద కుటుంబం. భర్త సత్తయ్య ఆరు నెలల నుంచి పేరాలసిస్ తో బాధపడుతున్నారు. నిర్మలమ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కూలీ పనులు చేసుకుంటూ అటూ భర్తను, ఇటు పిల్లలను సాదుతున్న నిర్మలమ్మకు ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని, అధికారులను నిరుపేద కుటుంబం వేడుకుంటుంది.



## శంకర్‌పల్లి బ్రిడ్జి పై మూసి వాగు ఉధృతి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి బ్రిడ్జి పై మూసి వాగు ఉధృతి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య,ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమంతంగా ఉండాలని రాబోయే రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఇంట్లో నుంచి బయటకు రావద్దని అవసరమైతే తప్ప బయటకి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అలాగే బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా ఈ రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చు అని పేర్కొన్నారు . తెలుగు రాష్ట్రాలను భారీ వర్షం విడటం లేదు అని అన్నారు. శుక్రవారం శనివారాలను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తుఫాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఇంటి వద్దనే ఉండుకుంటూ పనిచేసుకోమని అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎడవల్లి గ్రామపంచాయతీ వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు మద్రు ప్రసాదరావు,ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఆనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# చిన్నపాటి వర్షానికి ఇండ్లలోకి బారిగా వర్షం నీరు

**మురికి నీరు పోయే కాలువకు అడ్డంగా గోడ నిర్మించడం వలన భారీగా చేరిన వరద నీరు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో కొత్తగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ పై అడ్డంగా గోడ పెట్టడం వలన వర్షపు నీరు భారిగా చేరి ఇళ్లల్లోకి రావడం జరిగింది. అలాగే నూతనంగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లోని వాటర్ పోకుండా అడ్డుగా ఉండటం వలన అండర్ గ్రౌండ్ నుండి నీరు పైకి వచ్చి పలు ఇళ్లలోకి వచ్చాయని సమస్య వలన ప్రజలు చాలా ఇబ్బందిలకు గురయ్యారు కొంతమంది ఇళ్లను ఖాళీ చేసి వేరే రూమ్ లోకి వెళ్లా వలసి వస్తుందని ఇలా ఉంటే మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుపోకపోవడం వలన ఫతేపూర్ కౌన్సిలర్ రాములు మాట్లాడుతూ ఈ అండర్ గ్రౌండ్ వ్యవస్థ నూతనంగా నిర్మించిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ వలన కూడుకుపోయిందని కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు పలుమార్లు చెప్పిన పలు రకాల కారణాలతో నిర్లక్ష్యం చేశారని, ఈ సమస్యలకు పరిష్కారం లభించే వరకు నేను కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ప్రజల ఇళ్లల్లోకి వర్షపు నీరు రావడం చాలా బాధాకరమని ఈ వ్యవస్థకు మున్సిపల్ అధికారులే




కారణమని, తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

**మున్సిపల్ కమిషనర్ అధికారి వివరణ:**

శంకర్పల్లి మున్సిపల్ లోని 8వ వార్డు అయిన ఫతేపూర్ గ్రామంలో ఈ సమస్య దృష్టికి వచ్చిందని దీనికి కొన్ని కారణాల వల్ల నిర్లక్ష్యం అయిందని ఇందులో చాలా దిగువకు ఉండటం వల్ల ఇండ్లల్లోకి ఉండడం వల్ల వర్షం నీరు ఇళ్లలోకి వస్తుందని, రెండు రోజుల్లో పనులు అండర్ డ్రైనేజ్ పనులు మరియు సిసి రోడ్ పనులు మొదలవుతాయని ఆయన అన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు ఎలాంటి వ్యాధులు రాకుండా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పాలు పెరగడానికి క్యాల్షియం, మినరల్ మిక్సర్ లను పాడి రైతులకు పంపిణీ చేశారు. నూతనకల్ మండల పశువైద్యాధికారి డా.యం.రవికుమార్, డా. నాగేంద్ర బాబు పశు వైద్య సిబ్బంది సాయి గోపాల్,బోర వెంకన్న,మహేందర్ లు ఎదకురాని పశు వులను, వ్యాధిగ్రస్త పశువులను, గర్భ సంబంధ వ్యాధులకు చికిత్స చేశారు.ఆవులకు ఎడ్లకు,దూడలకు ముద్ద చర్మవ్యాధి రాకుండా టీకాలు వేశారు. నేటి కార్యక్రమంలో దరిపల్లి వీరన్న ,రైతులు పాల్గొన్నారు.




# పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సేవలందిస్తున్న వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ

**పేద ప్రజల కోసం రూ. 10 కోట్ల రూపాయలతో సేవలందించాం**

**3000 కుటుంబాలను ఆదుకున్నాం.... నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్నాం**

**ప్రజాసేవి లక్ష్యంగా బ్రాంచ్లను విస్తరిస్తున్నాం**

**సొసైటీ చైర్మన్ కె. రామారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో స్థాపితమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ, తమ మొదటి వార్షికోత్సవాన్ని జీడిమెట్లలో నిర్వహించింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కె. రామారావు, ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, డిపాజిట్ దారులు, రుణగ్రహీతలు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు మూడు శాఖల ద్వారా 10 కోట్ల రూపాయల సేవలు అందించామని, సుమారు 3,000 కుటుంబాలకు మద్దతు కల్పించామని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసి సేవల విస్తరణ లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అందిస్తున్నామన్నారు.




డిపాజిట్లు, లోన్లతో పాటు మెడికల్ క్యాంపులు, రుణగ్రహీతల కోసం ఇన్సూరెన్స్ పథకాలు ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రామకృష్ణ, వి.వి. రమణ రావు, డా. శ్రీనివాస్, డా. ఉమా గౌరీ, డా. మల్లికార్జునరావు గార్లను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవ్ సేవా ట్రస్ట్ కొంపల్లి ప్రతినిధులు హాజరై, నిర్వాహకులను సన్మానించారు.